# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## ప్రతి ఇంట్లో కాంతులు వెల్లివిరియాలి

**- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**



చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

నూతన సంవత్సరంలో ప్రతి ఇంట్లో కాంతులు వెల్లివిరియాలని రాష్ట్ర భూగర్భ గనులు, అటవీ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ది పొంది ఆర్థికంగా ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రతి కుటుంబంలో ఆనందం

**- ఇన్‌ఛార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్**



2023 సంవత్సరానికి గుడ్‌బై చెప్పి 2024 సంవత్సరంలోకి అడుగుపెడ్తున్న జిల్లాకు చెందిన ప్రతి కుటుంబం ఆనందమయం కావాలని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు కొత్త సంవత్సరం పురస్కరించుకొని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని జిల్లాను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడానికి కలసికట్టుగా కృషి చేయాలని ఆమె కోరారు.

## ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా అడుగులు

**- డిప్యూటీ సిఎం నారాయణస్వామి**



జిల్లా ప్రజానీకం ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా అడుగులు వేస్తూ జిల్లాను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళాలని డిప్యూటీ సిఎం నారాయణస్వామి పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరం పురస్కరించుకొని ఆదివారం డిప్యూటీ సిఎం నారాయణస్వామి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 2024 నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆనందాలు, అభివృద్ధి కాంతులు కన్పించాలని డిప్యూటీ సిఎం ఆకాంక్షించారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి

**- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె రోజా**



ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు మంజూరు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకొని ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె రోజా ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు మంత్రి ఆర్‌కె రోజా కొత్త సంవత్సరం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని, అందరు కలసికట్టుగా జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్ళడానికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## అభివృద్ధికి కంకణం

**- ప్రజలకు జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు**



ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు జిల్లా అభివృద్ధికి కంకణం కట్టుకొని కొత్త సంవత్సరంలో అడుగులు వేయ్యాలని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ఆకాంక్షించారు. 2024 ఆంగ్ల కొత్త సంవత్సరంను పురస్కరించుకొని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చేసుకొని జిల్లాను అభివృద్ధి పథంలోకి నడిపిస్తోందని, కొత్త ఏడాదిలో జిల్లా అభివృద్ధిలో మరింత ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు.

## స్వర్ణకవచ కిరీట అలంకారంలో శ్రీచెంగాళమ్మ



సూళ్లూరుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవి నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని స్వర్ణకవట కిరీట ధారియై సోమవారం భక్తులకు దర్శనమివ్వనున్నది. ప్రతి ఏటా అమ్మవారి దివ్య దర్శన రూపం కల్పించిన విధంగానే వేకులజాము నుంచే అమ్మవారి దర్శనభాగ్యం భక్తులకు లభించనుంది. పసిడి కాంతులతో విరాజిల్లే అమ్మణ్ణిని దర్శించుకొని ఆమె ఆశీస్సులు పొందాలని దేవస్థానం ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి కోరారు. దేవస్థానంలో నూతన ఆంగ్ల సంవత్సరం ఏర్పాట్లను కార్యనిర్వహణ అధికారి అరవభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు.

## కన్నులపండువగా
# కలియుగవైకుంఠం

**2024 నూతన సంవత్సరానికి స్వాగతం**
**భక్తులను ఆకట్టుకుంటున్న ఫలపుష్ప అలంకరణలు**






తిరుమల, డిసెంబర్ 31 ప్రభాతవార్త ప్రతినిధి:

సాధారణంగానే పాత సంవత్సరాదికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పేలా హిందూ ఆలయాలన్నీ అనాదికాలంగా సిద్ధమవుతున్నాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయాన్ని టిటిడి సర్వాంగసుందరంగా తీర్చిదిద్దింది. నూతన ఆంగ్లసంవత్సరం 2024 కు స్వాగతం పలుకుతూ, కొన్ని గంటల్లో రానున్న నూతన సంవత్సరంలో అందరికీ అంతా శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ సర్వాంగ సుందరంగా స్వాగత తోరణాలు, పుష్ప అలంకరణలతో ఆలయం కాంతులీనుతోంది. ఆలయంలోపల బంగారు వాకిలి, ధ్వజస్తంభం, వెండివాకిలి, మహాద్వారం ప్రత్యేకంగా పలు రకాల సువాసనల కట్‌ఫ్లవర్స్‌తో సర్వాంగసుందరంగా అలంకరించారు. భక్తులను ఆకట్టుకునేలా ఈ ఏర్పాట్లు ఉన్నాయి.

## నూతన సంవత్సరాదికి కాణిపాకం సన్నద్ధం

**వేకువజామున 3 గంటల నుండే సర్వదర్శనం**

కాణిపాకం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

హిందూ ధర్మపరిరక్షణ ట్రస్ట్, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఎటువంటి హంగు ఆర్భాటాలు, ప్రత్యేక ఏర్పాట్లు లేకుండానే నిరాడంబరంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం సోమవారం నూతన సంవత్సరాదికి సన్నదమైంది. ప్రతి ఏటా నూతన సంవత్సరాదికి విఘ్ననాయకుడైన గణనాథుని దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి భక్తులు అశేషంగా తరలిరావడం ఆనవాయితీ. సంవత్సరాది రోజున విఘ్ననాదుని దర్శించుకుంటే అంతా శుభాలే కలుగుతాయని భక్తుల విశ్వాసం. దీనితో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలనుండి కూడా భక్తులు స్వామి దర్శనార్థం పెద్దఎత్తున తరలి వస్తుంటారు. అయితే భారతీయ సంప్రదాయాలను వదిలి ప్రాశ్చాత్య సంప్రదాయాలకు పట్టం కడుతూ జనవరి 1న పండుగలు చేసుకోవడం భారతీయ వైదిక విధానం కాదని, భక్తులు సమర్పించే కానుకలను అలంకరణలకు ఆర్భాటాలకు ఖర్చు చేసి ఆలయాల వద్ద పండుగ వాతావరణం సృష్టించడం సరికాదని, కేవలం భక్తులకు సాధారణ ఏర్పాట్లు మాత్రమే చేయాలన్న కమీషనర్ ఆదేశాల నేపథ్యంలో ఎటువంటి ప్రత్యేక ఏర్పాట్లు లేకుండా కాణిపాకం ఆలయం సంవత్సరాదికి సన్నద్ధమైంది. ఈమేరకు జనవరి 1 శుక్రవారం నూతన సంవత్సరాది రోజున వేకువ జామున స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం 3గంటల నుండే భక్తులకు సర్వదర్శనం ప్రారంభం కానుంది.

## శ్రీహరికోట నుంచి నేటి ఉదయం
# పిఎస్‌ఎల్‌వి సి-58 ప్రయోగం

**- ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**
**- ఖగోళ అధ్యయనానికే ఎక్స్‌పో శాట్ ఉపగ్రహం**




శ్రీహరికోట (తడ), డిసెంబర్ 31 ప్రభాతవార్త

భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి సోమవారం ఉదయం 9.10 గంటలకు పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా ఖగోళంలో విశ్వ రహస్యాలు కనుక్కోడానికి ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఇటువంటి కీలకమైన, ప్రపంచానికి అవసరమైన ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. ప్రకృతి వైపరిత్యాలు పసిగట్టడానికి, నావిగేషన్ ఉపయోగాల కోసం, గ్రహాల పరిశోధనలకు మనం ఎన్నో ఉపగ్రహాలు ప్రయోగించి ఉన్నాం. అయితే అంతరిక్షంలోని రహస్యాలు పసిగట్టే నిమిత్తం భారత్ ఒక గూఢచారి లాంటి ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. దీనివల్ల అనేక ఉపయోగాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇస్రో వాటిలో కొన్నింటిని మాత్రమే బయటపెట్టింది. ఈ కీలక ఉపగ్రహ ప్రయోగం విజయవంతం అయ్యేందుకు పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్ ప్రయోగంలో శాస్త్రవేత్తలు తలమునకలయ్యారు. మన శాస్త్రవేత్తలకు ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ రాకెట్‌ను ఇందుకు రూపొందించారు. కేవలం రెండు స్ట్రాపాన్ల బూస్టర్లతో బరువు తక్కువగా పిఎస్‌ఎల్‌వి రాకెట్‌ను శాస్త్రవేత్తలు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి ఎక్స్‌పో శాట్‌ను దీని ద్వారా ప్రయోగిస్తున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే శ్రీహరికోట నుంచి ఈ ఏడాది మరెన్నో ప్రయోగాలు, పరిశోధనలకు అవకాశం ఉంటుంది. జనవరిలోనే జిఎస్‌ఎల్‌వి మార్క్2 రాకెట్‌ను ప్రయోగించడానికి మరోవైపు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం పిఎస్‌ఎల్‌వి సి-58 మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగిస్తుండగా, జిఎస్‌ఎల్‌వి మార్క్2ని రెండవ ప్రయోగ వేదిక నుంచి ప్రయోగించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 6న ఆదిత్య ఎల్1 ఉపగ్రహం సూర్యుడికి మరింత దగ్గరగా ఎల్1 పాయింట్‌కు చేరి సూర్య పరిశోధనలకు బీజం వేయనుంది.



గూడూరులో ఆదివారానికి నిరవధిక సమ్మె ఆరవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు శిభిరంలో వంటి కాలుపై నిరసన తెలియజేయడం జరిగింది
ప్రభాతవార్త, గూడూరు

## మంత్రి పెద్దిరెడ్డి తప్పుచేశారని నిరూపిస్తే
# మూకుమ్మడి రాజీనామాలు చేస్తాం

**- ఎమ్మెల్సీ,జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్**



కుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పంలో తప్పు చేశారని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు నిరూపిస్తే తాము తమ పదవులకు మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ ప్రకటించారు. ఆదివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్‌లతో కలసి మాట్లాడారు. ప్రజల్ని మోసగించడంలో చంద్రబాబునాయుడు పిహెచ్‌డి పొందారని విమర్శించారు. ప్రజలు తనని నమ్మరని తెలిసి తికమక పెట్టడమే ఆయన లక్ష్యమన్నారు. మంత్రి రామచంద్రారెడ్డినే తిట్టడాన్ని చంద్రబాబు పనిగా పెట్టుకున్నారు. కుప్పం ప్రజలపై చంద్రబాబుకు మమకారం లేదన్నారు. కరోనా సమయంలో చంద్రబాబు, నారా లోకేష్ ఎక్కడున్నారో అందరికీ తెలుసని కనీసం ఎవరు ఉన్నారు చనిపోయారు అనే విషయాలు కూడా తెలీదన్నారు. కుప్పంలో ఎయిర్‌పోర్టు కట్టి గుమ్మడికాయలు ఎగుమతి చేస్తారా అని ప్రశ్నించారు. కుప్పంపై చంద్రబాబుకు మక్కువ ఉంటే కియా పరిశ్రమ ఎందుకు తేలేదని ప్రశ్నించారు. కుప్పం కొత్తపేటలో మూడు కోట్లతో తామే అభివృద్ధి చేశామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి చొరవతో శ్రీ తిరుపతి గంగమ్మగుడి, మల్లప్పకొండ, పెద్దపులి గంగమ్మ ఆలయాలు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్సీ పాలనలో రెండువేల కోట్ల సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామన్నారు. కుప్పంలో వందలకోట్ల గ్రానైట్, భూములు దోచుకుంది దేశం నేతలేనన్నారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివారిశ్రీనివాసులు, గుడుపల్లె ఆర్. చంద్రశేఖర్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్ తమ బంధువుల పేరిట భూకబ్జాలు చేయలేదా అని ప్రశ్నించారు. కుప్పంలో చంద్రబాబు జనసేన కండువా కప్పుకున్నారని అసలు ఎవరు ఏపార్టీలో ఉన్నారో తమకు క్లారిటీ ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బాబు కుప్పంలో ఎక్స్‌పైర్ కావడం ఖాయమన్నారు. లోకేష్‌ను సిఎం చేయాలని జనసేన, కాంగ్రెస్, బిజెపిలతో బాబు జతకట్టడం ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలే చంద్రబాబును సూపర్‌సిక్సర్‌కంటే మించి కొడతారన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి, గుడుపల్లె జడ్పీటిసి కృష్ణమూర్తి, వడ్డెర కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ పెద్దన్న, కౌన్సిలర్ మోహన్‌రాం, గుడుపల్లె కో కన్వీనర్ రామూర్తి పాల్గొన్నారు.

## పీఎస్‌ఎల్‌వి రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని ఇసుకతో సైతక శిల్పం




చిల్లకూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త

చిల్లకూరు మండలం ఏరూరు గ్రామం చెందిన మంచాల సనత్ కుమార్ ఆదివారం సిలికా ఇసుకతో తిరుపతి జిల్లాలోని ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు పిఎస్ఎల్విసి 58 రాకెట్ ప్రయోగం ప్రతిష్టాత్మకంగా జరుగుతుందని దిగ్విజయంగా నింగిలో కేగిసి మన దేశ ఖ్యాతి ప్రపంచానికి తెలిసే విధంగా ఈ 2024లో అందరు కూడా దిగ్విజయంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నేడు 9 గంటల 10 నిమిషాలకి శ్రీహరికోటలో నింగిలోకి ప్రవేశించనున్న రాకెట్ విజయవంతం అవ్వాలని దీని ద్వారా దేశానికి ఎంతో మేలు చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. అదే విధంగా 2024లో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# చెరువులోకి దూసుకెళ్ళిన కారు-ఇద్దరు మృతి

**-ప్రాణాలతో బయటపడ్డ ముగ్గురు**



మృతిచెందిన ప్రభాకర్, స్టీఫెన్‌రాజ్, చెరువులో దూసుకెళ్ళిన కారు

కెవిబిపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

కెవిబిపురం మండలంలోని ఆరే సిద్దేశ్వర కోనలో ఆదివారం చెన్నై నుంచి వచ్చిన ఐదుమంది యువకులు కోనకు వెళ్ళి తిరుగు ప్రయాణంలో కారులో ప్రయాణిస్తూ రావడంతో సమీపంలోని మిద్దెకండ్రిగ చెరువులో కారు అదుపుతప్పి దూసుకెళ్ళడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారు. కెవిబిపురం ఎస్ఐ సునీల్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి చెన్నైకు చెందిన ఐదుమంది స్నేహితులు చెన్నైకు చెందిన పట్టాబిరాం సిటీకి చెందిన కెప్టెన్ ప్రభాకర్(31), కమల్‌నాథ్, పూనమలైకి చెందిన స్టీఫెన్‌రాజ్(31), మారుతి, కారు డ్రైవర్ దినేష్‌లు చెన్నైలో చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా వీరు ఆదివారం ఉదయం చెన్నై నుంచి టిఎన్02పి6527 ఆల్టో కారులో కెవిబిపురం మండలంలోని సిద్దేశ్వర కోనకు బయలుదేరి వచ్చారు. కోనలో మునిగి తిరిగి పయనమైన వారు కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్ళడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుమందిలో ఇద్దరు మృతిచెందగా మరో ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారు. వెంటనే పోలీసులుకు సమాచారం అందించడంతో సంఘటనాస్థలానికి చేరుకుని జెసిబి సాయంతో కారును చెరువులో నుంచి బయటకు తీశారు. మృతిచెందిన కుటుంబసభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు. కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.




## జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి అంటూ పాదయాత్ర

సదుం,డిసెంబరు31ప్రభాతవార్త



ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మంగళగిరికి చెందిన కె.బసవరావు అన్నారు. ఆయన ఇందుకోసం ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. ఈ పాదయాత్ర ఆదివారం సదుం మండలంలోకి ప్రవేశించడంతో ఎంపీపీ ఎల్లప్ప ఆధ్వర్యంలో పలువురు వైకాపా నాయకులు ఆయనకు, ఆయన బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టనట్లుగా ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కొత్త సంవత్సరంలో అవ్వాతాతలకు మాట చెప్పినట్లుగా పించను మూడు వేలు ఇస్తున్నారన్నారు. అటువంటి ముఖ్యమంత్రిని మళ్లీ మనం గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట సభ్యులుగా డేవిడ్, శ్రీనాద్, రాజేష్, విజయ్, మోహన్,ధర్మతేజలు ఉండగా, ఇందులో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి,తాటిగుంటపాలెం ఉపసర్పంచి రామచంద్రయ్య,గొంగివారిపల్లె మాజీ సర్పంచి నారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్ జీవీరమణ,దళిత సంఘాల నాయకులుమల్లేపల్లె శ్రీనివాసులు, శ్రీరాములు,వెంకటనారాయణ,నాగరాజ,చందు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## కట్టమంచి చెరువు కట్టపై సూర్య నమస్కారాల బోర్డు

- మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ వినూత్న ఆలోచనకు కార్యాచరణ

చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:



నగర ప్రజల ఆరోగ్య పరిరక్షించ దానికి ప్రతి రోజు సూర్య నమస్కా రాలు చేయడానికి కట్టమంచి చెరువు కట్టపై కమీషనర్ డాక్టర్ జె.అరుణ సూర్య నమస్కారల బోర్డును ఏర్పాటు చేశారు. ఈ బోర్డుపై ఓం మిత్రాయనమః, ఓం రావీయేనమః, ఓం సూర్యనారాయణ నమః అంటూ శ్లోకాలు వున్నాయి. ఈ సందర్భంగా కమీషనర్ డాక్టర్ జె.అరుణ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో నగర ప్రజల కోసం కట్టమంచి చెరువు కట్టపై వున్న వాకింగ్ ట్రాక్‌లో సూర్య నమస్కారాల్లోని మొత్తం 12 ఆసనాలకు సంబంధించి బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచి ఆరోగ్యానికి సూర్య నమస్కారాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. వీలు చూసుకొని ఈ ఆసనాలను ప్రతి ఒక్కరు చేసుకోవచ్చున్నారు. చెరువు కట్ట సుందరీకరణ పనుల్లో సూర్య నమస్కారాలపై అవగాహన పెంచడం కోసం మొత్తం 12 ఆసనాల చిత్రాలు, ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## లయన్స్‌క్లబ్‌చే ఉచిత గుండె చికిత్స శిబిరం

కుప్పంరూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

కుప్పం లయన్స్‌క్లబ్, కోలారు జాలప్ప నారాయణ హృదయాలయ, బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి అధ్వర్యంలో ఆదివారం కుప్పంలో ఉచిత గుండె చికిత్స శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 65 మందికి ఉచిత గుండె పరీక్షలు నిర్వహించి గుండె శ స్త్రచికిత్సకు నలుగురిమందిని ఎంపిక చేశారు. ప్రతినెల ఆఖరి ఆదివారం ఈ శిబిరం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ అధ్యక్షుడు డా॥ మహేష్, బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి చైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యేంద్రశేఖర్, లయన్స్ క్లబ్ కార్యదర్శి పిజి సెల్వం, ప్రసాద్, డా॥ సుదర్శన్, డా॥ కృష్ణమూర్తి, శివప్రసాద్, మతీన్, చరణ్, గిరిధర్, డా॥ కిరణ్, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ భరత్‌చే సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను బాధితులకు ఆదివారం ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ అందించారు. కుప్పం మున్సిపల్ డికెపల్లికి చెందిన గుణశేఖర్‌కు 1.20లక్షలు, కంగుంది పంచాయతీ గిద్దెగానిపెంటకు చెందిన కృష్ణవేణికి 1.50లక్షలు, శాంతిపురం మండలం కెనమాకులపల్లికి చెందిన సతీష్‌కు 2.40లక్షల చెక్కులు అందించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, బిల్డింగ్ సొసైటీ ఛైర్మన్ అబ్బాస్, స్థానిక నేతలు పాల్గొన్నారు. శాంతిపురం మండలం సిద్ధారెడ్డపల్లికి చెందిన రామచంద్రప్ప గౌడు అంత్యక్రియలకు ఎమ్మెల్సీ భరత్ పదివేల ఆర్థికసాయం అందించారు.

## ఆనందమయం అమ్మవారి సన్నిధానం

బోయకొండ(చౌడేపల్లి), డిసెంబర్ 31 ప్రభాతవార్త



కోరినవారి కొంగుబంగారం బోయకొండ గంగమ్మ సన్నిధానం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం కొండ దినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేకాభిషేకం, అలంకరణగావించారు. రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో యాత్రీకులు తరలిరావడంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. బొమ్మనూరు పాపన్న అన్నదానానికి రూ. 10వేలు, రాజంపేట షంసుద్దీన్ రూ. 10వేల వరకు విలువ చేయు తీర్థమిచ్చే వెండి ఉద్దరిణి విరాళంగా అందించారు. దాతలకు అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి, తీర్థ ప్రసాదాలందించారు. ఆలయ ఛైర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, ఆలయ పర్యవేక్షకుడు వీరకుమార్, అధికార, అర్చక, సిబ్బంది యాత్రీకులకు సేవలందించారు.

## కృష్ణదేవరాయల విగ్రహ మహోత్సవానికి తరలిరండి

చౌడేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



పుంగనూరు భీమవరం బైపాస్ రోడ్డు వద్ద తలపెట్టిన శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహ మహోత్సవానికి తరలిరావాలని పలువురు పిలుపునిచ్చారు. స్థానిక చాకలివీధిలోని గంగమ్మ వివాహవేదికా భవనంలో ఏర్పాటు చేసిన సభలో నాయకులు ప్రసంగిస్తూ జనవరి 7న పుంగనూరు బైపాస్‌లో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టిటిడి బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్‌కుమార్, రాష్ట్ర సాంస్కృతిక కళల ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, ఎంపిపి గాజుల రామ్మూర్తి, పుంగనూరు పరిశీలకుడు జింకా చలపతి, బోయకొండ ధర్మకర్త మండలి సభ్యుడు పవన్‌రాయల్, మాజీ మండలాధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డిప్రకాష్, బోయకొండ మాజీ ఛైర్మన్ మిద్దింటి శంకరనారాయణ, హెచ్‌డిఎస్ ఛైర్మన్ కె.కళ్యాణ్‌భరత్, వైకాపా యువజన నేత హరీష్‌రాయల్, సర్పంచు శ్రీరామ్ భరత్‌వరుణ్, శ్రీరామ్ అరుణ్‌రాయల్, పూల త్యాగరాజు, మండలంలోని బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టకు తరలిరండి

సదుం,డిసెంబరు31ప్రబాతవార్త



మండల పరిదిలోని ప్రతి ఒక్కరు జనవరి నెల7వ తేదీ పుంగనూరు బైపాస్ సర్కిల్‌లో ప్రారంభిం చనున్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టకు తరలిరావాలని పుంగనూరు నియోజక వర్గ బలిజసంఘం నాయకులు కోరారు. ఆదివారం సదుంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా విగ్రహం తయారైందని ఆరోజు ప్రతిష్టించనున్నామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిధున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాదరెడ్డి, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి తదితరులు పాల్గొంటారని చెప్పారు. బలిజలు అందరు ఐకమత్యంగా ఉండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విఙప్తి చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తితిదే బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జానపద కళల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కొండవీటి నాగబూషణం, మదనపల్లె మునిసిపల్ వైస్ చైర్మెన్ జింకావెం కటాచలపతి,పుంగనూరుకు చెందిన నానబాల గనేష ్,కేసీటీవీ ముత్యాలు,కుమార్, సదుం మండల బలిజ సంఘ నాయకులు ఆకుల శ్రీనివాసులు, నాగరాజ, సుబ్రమణ్యం, వెంకటకుమార ,జగదీష్, శేషగిరి, హనుమంతు, వెంకటరత్నం,గణేష్, వెంకటరామయ్య, చీలసాని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం నారాయణస్వామి వెంటే రెడ్డి సామాజిక వర్గం

**ఎస్ఆర్‌పురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** జిడినెల్లూరు నియోజకవర్గ పరిధిలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందన వారందరు డిప్యూటీ సిఎం నారాయణస్వామి వెంటే నడుస్తామని జడ్పీటిసీ రమణ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గంగమ్మ గుడి ఆవరణలో ఆదివారం జడ్పీటిసీ ప్రసాద్‌రెడ్డితో కలిసి వైకాపా నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రమణప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జిడినెల్లూరు నియోజకవర్గ పరిధిలోని రెడ్డి సామాజిక వర్గం, ఇతర అన్ని వర్గాలు డిప్యూటీ సిఎం నారాయణస్వామి వెంట నిలిచి ఆయన విజయానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు డిప్యూటీ సిఎం నారాయణస్వామికి హ్యాట్రిక్ విజయం అందించడానికి కలసి మెలసి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల వైకాపా కన్వీనర్ మణి, మాజీ జడ్పీటిసీ గురువారెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు దిలీప్‌రెడ్డి, కాపు సంఘ అధ్యక్షుడు విజయ్‌బాబు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుప్పయ్య, నాయకులు జనార్ధన్, కోటిరెడ్డి బాబు, మార్కొండయ్య, దామునాయుడు, భాస్కర్‌నాయుడు, భాషా, జయ, సర్పంచ్ ఢిల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ప్రతిక్షణమూ ప్రజాసేవకోసం జీవిస్తా

–వేణుగోపాల్‌రెడ్డి

పుంగనూరు,డిసెంబరు 31 ప్రభాతవార్త :



ఎటువంటి ప్రతిఫలమూ ప్రజల వద్దనుంచి ఆశించకుండా ప్రజాసేవలోనే జీవితాంతం ఉంటానని ఎన్వీఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఆయన ప్రజలతో మమేకం అనే కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికీ వెళ్ళి వ్యారిని పలుకరిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. చిన్నతనం నుంచి గ్రామాలలో పెరిగి,గ్రామీణ ప్రజల సమస్యల మద్యన జీవించడంతో గ్రామాల ప్రజల ఆప్యాయతలకు కట్టుబడి ఉన్నానన్నారు. స్వచ్ఛమైన ప్రజల మనసులలో మరింతకాలం నిలిచేందుకు ఎన్వీఆర్ ట్రస్టు పేరిట పదేళ్ళుగా విద్యావైద్యం,ఆరోగ్య సేవలందిస్తున్నాని వివరించారు. ప్రజలకు ఆయా గ్రామాలలో కావాల్సి సదుపాయాలతో పాటూ ఆలయాల నిర్మాణం,ఆధ్యాత్మిక సేవలు,ప్రార్థనా మందిరాల నిర్మాణం వంటి సామాజిక కార్యక్రమాలకు ఇతోధికంగా సాయపడుతున్నానన్నారు. ఇదే క్రమంలో ప్రజలు తనను రాజకీయాలలోనికి రావాలని పిలుపునిస్తున్నారని,వారి అభిమతం మేరకే తాను ఏపార్టీలో చేరాలో నిర్ణయించుకుంటానన్నారు.జనవరి 1,ఆంగ్లసంవత్సరం సందర్భంగా చదళ్ళగ్రామంలో ప్రతి ఇంటికి ట్రస్టు సభ్యులు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి శివకుమార్‌రెడ్డి,సభ్యులు పాల్గొన్నారు.

## వాల్మీకులకు ఏకష్టమొచ్చినా..ఆదుకునేందుకు సిద్ధం

పుంగనూరు,డిసెంబరు 31 ప్రభాతవార్త :



సమాజంలో దారుణమైన జీవితాలతో,ఏపూటకాపూట తినేందుకు సంపాదించుకుని జీవిస్తున్న పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని వాల్మీకులను ఆదుకునేందుకు తాను సిద్దంగా ఉన్నానని ,ఎవరికి ఏకష్టం వచ్చినా తనకు సమాచారం ఇవ్వాలని విశ్రాంత డిఎస్పీ,మాజీ జాతీయ వాలీబాల్‌క్రీడాకారు డు,ప్రగతిదాత వాలంటీ సంస్థ వ్యవస్థాపకుడు,రాష్ట్రవాల్మీకి సంఘ నాయకుడు సుకుమార్‌బాబు అన్నారు. ఆంగ్లసంవత్సరాది సందర్భంగా ఆయన పుంగనూరులో విలేకరులతో మాట్లాడుతూ ఇతర ప్రాంతాలలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించి,వారికి ఆయా ప్రభుత్వాలు సాయపడుతున్నాయన్నారు. అయితే,రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించేందుక ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేరలేదన్నారు. దశాబ్దాల తరబడి వాల్మీకులు నిర్లక్ష్యానికి గురయ్యారన్నారు. వాల్మీకులు రాష్ట్రవ్యాప్తంగా బలపడి ఉద్యమం సాగించేందుకు సిద్దంగా ఉండాలన్నారు.ఈసందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,సీ ్వట్లుపంచారు.తననుపుంగనూరుకుచెందిన వాల్మీకులు9440078784 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సంఘ కార్యదర్శి సులోచన,వాల్మీకి సంఘస్తులు, పాల్గొన్నారు.

## జైపూర్‌కు తరలిన బాలికల కబడ్డీ జట్టు

–విజయవంతమైన కోచింగ్ క్యాంపు

చౌడేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



జాతీయస్థాయి 67వ ఎస్‌జిఎఫ్ క్రీడల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర అండర్–17 బాలికల జట్టు రాజస్థాన్ రాజధాని జైపూర్‌కు తరలి వెళ్ళింది. డిసెంబర్ 23నుంచి 30వరకు స్థానిక ఉన్నతపాఠ శాల ఇండోర్‌స్టేడియంలో పిడి వెంకటేశ్వర్లు, పిఇటి రాజేంద్రబాబులు రాష్ట్ర జట్టుకు కోచింగ్ క్యాంపు నిర్వహించారు. జైపూర్‌లో జనవరి 3నుంచి 8వరకు జాతీయస్థాయిలో జరిగే కబడ్డీ పోటీల్లో మన రాష్ట్రజట్టు తలబడుతుందన్నారు. కోచింగ్ క్యాంపు నిర్వహణకు అయ్యే భోజనవసతి, క్రీడాకారిణులకు సమదుస్థులను పంపిణీ చేసిన రాష్ట్రయువకాపునాడు అధ్యక్షుడు మిద్దింటి కిషోర్, సర్పంచు శ్రీరామ్ భరత్‌వరుణ్, పిల్లారీ ఏజెన్సీస్ పిల్లారి జీవన్‌ప్రకాస్, జిల్లా ప్రైవేటు పిఇటిల సంఘ కార్యదర్శి వి.లీలాకుమార్‌నాగ్, కడియాల మహేష్‌బాబులకు ప్రధానోపాధ్యాయుడు నాగరాజరెడ్డి, పిడి, పిఇటిలు కృతజ్ఞతలు తెలిపారు. జాయతీస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## పంట నమోదులో విఎఎల అవస్థలు

చిట్టమూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పంట నమోదులో విఎఎలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ-క్రాప్ నమోదు ద్వారా రైతులకు పలు ప్రయోజనాలు ఉండటంలో ప్రభుత్వం పంట నమోదును తప్పనిసరి చేసింది. అయితే ఈ-క్రాప్ నమోదులో జియో కోఆర్డినేట్స్ పొందుపర చడంతో వ్యవసాయ సహాయకులు ప్రతి సర్వే నంబరు దగ్గరకు వెళ్లి నమోదు చేయాల్సి ఉంది. ఒక రైతుకు ఎన్ని సర్వే నంబర్లు ఉంటాయో అన్ని నంబర్లు నమోదు చేయడం విఎఎలకు భారంగా మారింది. ప్రత్యేకంగా రూపొందించిన ఈ-క్రాప్ యాప్‌లో ఖాతా నంబరుతో పంట నమోదు చేసి ఒకేసారి అన్ని సర్వేనంబర్లు చేయవచ్చు. తద్వారా విఎఎలకు కొంతవరకు సులభంగా ఉంటుంది.

**విష పురుగుల మధ్య పంట నమోదు**

ఇదిలావుంటే ఈ-క్రాప్ నమోదు విఎఎలకు ప్రాణ సంకటంగా మారింది. ముఖ్యంగా మహిళా విఎఎలు ఒంటరిగా పొలాల్లో తిరగలేక సతమతం అవుతున్నారు. పొలం గట్లపై దట్టమైన గడ్డి ఉండటంతో విష పురుగుల సంచారం ఉండటంతో పలువురు విఎఎలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉద్యోగాలు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2023 రబీలో చిట్టమూరు మండలంలోని 15 రైతు భరోసా కేంద్రాల పరిధిలో సుమారు 24 వేల ఎకరాలు ఈ-క్రాప్ చేయాల్సి ఉంది. అధికారులు విఎఎల భద్రత, పని ఒత్తిడి దృష్ట్యా వేగంగా ఈ-క్రాప్ నమోదు జరిగేందుకు వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాల్సిన అవసరం ఉంది.

## శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవి క్యాలెండర్ ఆవిష్కరణ

సూళ్లూరుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమే శ్వరి దేవి దేవస్థానంలో ఆధ్వర్యంలో ముద్రించిన నూతన ఆంగ్ల సంవత్స రాది క్యాలెండర్ ను ఆది వారం దేవస్థానం ప్రాంగ ణంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అమ్మణ్ణి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని అమ్మణ్ణిని వేడుకుంటున్నట్లు తెలిపారు. చెంగాళమ్మ చల్లని ఆశీస్సులతో సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని తన శాయశక్తులా అభివృద్ధి చేసేందుకు కృషి చేశానని, భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చేసేందుకు పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి అరవభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు కర్లపూడి సురేష్‌బాబు, ఎంఎం పద్మజ, ఓలేటి బాలసత్య నారాయణ,బండిసునీత,ముప్పాళ్లచంద్రశేఖర్‌రెడ్డి, వంకా దినేష్, నాయుడుకుప్పం నాగమణ పాల్గొన్నారు.

## వంజివాకలో దుప్పట్లు పంపిణీ

కోట,డిసెంబర్ 31 ప్రభాతవార్త

కోట మండలం చిన్న వంజివాక గ్రామంలో ఆదివారం కోట మండల భాజపా అధ్యక్షులు డాక్టర్, సారంగం రమేష్‌బాబు ఆధ్వర్యంలో పేద ప్రజలు దుప్పట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్లకూరు మండలం ఏల్లారు గ్రామానికి చెందిన కొండవీటి నాగేశ్వరరావు 41వ జయంతిని పురస్కరించుకొని చిన్న వంజివాక గ్రామంలో గిరిజనలకు దుప్పుట్లు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. సేవ కార్యక్రమంలో మండల భారతీయజనతాపార్టీ ఎల్లపు ముందు వరసులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయశ:కర్ చారిటుబల్ ట్రస్ట్ సభ్యులు ,శ్రీనివాసులు,పోలయ్య , నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు టిడిపి సంఘీభావం

సూళ్లూరుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సంఘీభావం ప్రకటించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులను కలిసి వారికి సంఘీభావం తెలిపి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. పారిశుధ్య కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. వారి డిమాండ్లను సానుభూతితో పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని నెలవల సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, వేనాటి జనార్ధన్‌రెడ్డి, సిహెచ్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పోటీలకు హిమతేజ

కోట,డిసెంబర్ 31 ప్రభాతవార్త



కోట మండలం విద్యానగర్ ఎన్‌బీకేఆర్ సైన్సుఅండ్ ఆర్ట్సులో సినియర్ ఇంటర్మీడియట్ చదువుతున్న వలిపి హిమతేజ అంతర్జాతీయ పోటలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆమేరకు ఆదివారం హిమతేజ ను కళాశాల మేనేజర్ కోటాం రెడ్డి రామకృష్ణారెడ్డి అభినిందించారు. డిసెంబర్ 30న మహరాష్ట్రలోని చంద్రపూర్ స్టేడియంలో జరిగిన 67 వ నేషనల్ స్కూల్ గేమ్స్‌లో 100 మీటర్ల పరుగు పందెంలో ఆంధ్రప్రదేశ్ తరుపున హిమతేజ పాల్గొన్నారు. అక్కడ సీల్వర్ మేడల్ సాధించి ఎన్‌బీకేఆర్ కీర్తి ప్రతిష్టను జాతీయ స్దాయిలో ఇనుమడింప చేశారు. త్వరలో జరిగే అంతర్జాతీయ పోటీల్లో ఆడునున్నారు. ఈ సందర్బంగా కో ఆర్డినేటర్ రాజష్, అధ్యాపకురాలు, శారద, బోదనతేర సిబ్బంది అభినిందించారు.

**మట్టిలో మాణ్యకం:** ఊనుగుంటపాళెం కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ వలపి వెంకటేశ్వర్లు తనయుడు వలిపి హిమతేజ ఇప్పటికి అనేక సార్లు క్రీడ పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్దాయిలో తన ప్రతిభ చూపి ఉత్తమ క్రీడకారుడుగా పలు పురస్కారాలను సొంతం చేసుకున్నారు.ఆటు విద్యలోనే కాకుండా ఇటు క్రీడ రంగంలో కూడా హిమతేజ ముందు వరసులో ఉంటున్నారు. గ్రామీణి ప్రాంతంలో జన్మించిన ఆటల్లో తమ ప్రతిభాపాటవాలతో దూసుకుపోతున్నారు.

## ఎన్ని కేసులు బణాయించిన నిరంతరం ప్రజా క్షేత్రలో ఉంటాను

మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త



ఎన్ని కేసులు బణాయించిన నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటానని మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరులోని తన నివాసంకు వచ్చి పోలీస్ వారు నూతన సంవత్సరం సందర్భంగా గిఫ్ట్ రూపంలో 41 నోటిస్ అందించారు. ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ ప్రజలలోకి వెళుతున్నానని తనపై ఇప్పటికే 14 కేసులు పెట్టునున్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన, ఎక్కడ వెనక్కి తగ్గకుండా ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్తానని అన్నారు.

## అర్థనగ్న ప్రదర్శన చేసిన మున్సిపల్ కార్మికులు

వెంకటగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త




డిమాండ్ల సాధనకు మున్సిపల్ కార్మికుల చేస్తున్న సమ్మెలో భాగంగా ఆదివారం పట్టణ పురవీధుల్లో అర్ధనగ్న ప్రదర్శన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టినటువంటి మున్సిపల్ కార్మికుల సమ్మె ఆదివారం నాటికి ఆరవ రోజుకు చేరింది. వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి అర్ధనగ్న ప్రదర్శన బయలుదేరి ఆర్టీసీ బస్టాండ్, రాజా వీధి, ఎంపిడిఓ ఆఫీస్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య, వెంకటగిరి పట్టణ మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు టి. సుబ్బయ్య, ఎస్ ప్రసాద్‌లు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్ర సందర్భంగా మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయాలని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేసినటువంటి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల్ని అందరూ దేవుళ్ళని పొగిడారని అన్నారు. మా పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి శాలువాలు కప్పి అభినందించారని అన్నారు. మా పారిశుద్ధ్య కార్మికుల బాధలు మా కష్టాలు ఈ ప్రభుత్వాలకు పట్టడం లేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని అన్నారు. లేదంటే సమ్మె రోజురోజుకీ ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏ. మంజుల, సుభాషిని, మున్సిపల్ కార్మికులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## ఆలయాలపై దాడులు దారుణం..

–హిందూ సంఘాల ఆందోళన

పుంగనూరు,డిసెంబరు 31 ప్రభాతవార్త :

పట్టణంలోని ఏటిగడ్డపాలెంలో ఆలయంపై కొందరు దాడులకు పాల్పడడం దారుణమని,ఇదే క్రమంలో నచ్చచెప్పడానికి వచ్చిన వారిని గాయపరచడం పట్ల చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు ఆదివారం పట్టణంలో ఆందోళన నిర్వహించాయి. ఈసందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏటిగడ్డపాలెంలో జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా ఆప్రాంతానికి చెందిన కొందరు ముస్లింలు హరిజనవాడకు చెందిన ఒక యువకుడిని గాయపరచడంతో పాటూ ఆలయంపై దాడిచేసి రాళ్ళు రువ్వారు. దీంతో ఆగ్రహించిన హిందూ సంఘాలు,ఏటిగడ్డపాలెం మహిళలు, ఆందోళన నిర్వహించారు. ఈసంఘటనపై వెంటనే దర్యాప్తుచేసి చర్యలు తీసుకోవాలని హిందూసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించండి

మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మస్తాన్ యాదవ్

వెంకటగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

2024 సంవత్సరంలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని డాక్టర్ మస్తాన్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బోలిగల మస్తాన్ యాదవ్ తెలిపారు. 14వ వార్డు హనుమాన్ నగర్‌లో ఆయన భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయాలని కోరారు. వెంకటగిరిలో టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ప్రతి ఒక్కరి భవిష్యత్తు చంద్రబాబు నాయుడు చూసుకుంటారని తెలిపారు. తెలుగుదేశం గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఆయన ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ భవిష్యత్తు గ్యారంటీ బాబు షూరిటీ కరపత్రాలు పంపిణీ చేసారు. ఆయన పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయన వెంట నాయకులు మురళి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

గూడూరు డిఎస్పి సూర్య నారాయణ రెడ్డి

గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త



పేదవారికి స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న సహాయాన్ని వారు సద్వినియోగం చేసుకుని వాళ్ళను గుర్తుంచుకోవాలని సమాజంలో ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలని గూడూరు డిఎస్సి సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణ సమీపంలోని చవటపాలెంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి అందించారు. ఈ సందర్భంగా డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సమాజంలో సత్ప్రవర్తనతో ఉంటూ మంచి పేరు పొందాలని తెలిపారు. క్లబ్ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేటి పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణ చూసుకోవాలని మంచి ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణు వందన, స్నేహలత రెడ్డి, శశిరేఖ, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ చాంబర్ సదస్సుకు తరలిరండి

బొబ్బిలి యాదవ్



పుత్తూరు, డిసెంబరు 31 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ ఆధ్వర్యంలో జనవరి 3వ తేదీన మంగళగిరిలో జరిగే రాష్ట్ర వ్యాప్త పంచాయతీ చాంబర్ సదస్సుకు నియోజకవర్గంలో వున్న సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసిలు హాజరు కావాలని మండలంలోని తడుకు పంచాయతీ సర్పంచ్ బొబ్బిలి యాదవ్ పిలుపునిచ్చారు. సదస్సుకు ముఖ్య అతిథిగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశానికి సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి మాజీ సభ్యులు కూడా హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

పుత్తూరు, డిసెంబరు 31 ప్రభాతవార్త :



పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థుల ఆత్మీక సమ్మేళనం ఆదివారం స్థానిక ప్రభుత్వ కాలేజీ ఆవరణలో ఘనంగా జరిగింది. ఒకే వేదికపై అందరూ కలిసి తాము చదువుకున్న రోజులను జ్ఞాపకం చేసుకున్నారు. అప్పటి మాటలు, ఆటలు తలుచుకుని హాయిగా నవ్వుకున్నారు. ఒకరినొకరు పరస్పరం పలకరించుకుంటూ...సంతోషంగా కాలం గడిపారు. ఈ సంద్భంగా గురువులైన కుప్పమ్మ, నిర్మల గారితో పాటు పట్టణంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనివాస రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ డి.జయప్రకాశ్ చిట్టి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ వి.ఎం.మాహీన్, విద్యా సంస్థ అధినేత కె.టి.ప్రసాద్‌రెడ్డి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# దేవాంగ సంఘం కాలమానపట్టిక ఆవిష్కరణ

వరదయ్యపాలెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



వరదయ్యపాలెం బజారు వీధిలోని దేవాంగ సంఘం కార్యాలయం నందు దేవాంగ సంఘం కాలమాన పట్టికను సంఘం ప్రతినిధులు నడుమ ఘనంగా ఆవిష్కరించారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పృథ్వి రవి, మన్నెముద్దు రఘురామ్ ఆధ్వర్యంలో బొప్పన చెంగల్వరాయం క్యాలెండరును ఆవిష్కరణ చేసి రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబుకు, పన్నెం నిర్మల్ కుమార్‌కు, ఉప సర్పంచ్ బొప్పన చంద్రబాబుకు అందించారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ సంఘం ఆవిర్భవం నుండి విద్యాభివృద్ధి కొరుకు ప్రభుత్వ పాటశాలలో చదివే విద్యార్థులకు చేస్తున్న కార్యక్రమానికి అందరూ ఎప్పటిలాగే సహాయ, సహకారాలు అందించాలని, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో మన వారు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఐక్యతగా మెలుగుతూ, సమ సమాజంలో ప్రాధాన్యత చాటుకుంటూ, మార్గదర్శకంగా ఉండాలని హితవు పలికారు. ప్రతి సంవత్సరం కూడా క్యాలెండరు ముద్రణ కొరకు సహకరిస్తున్న దాతలకు సంఘం నుండి ధన్యవాదాలు తెలిపారు. ఆల్ ఇండియా దేవాంగ మీడియా ప్రతినిధి గుత్తి త్యాగరాజు, దేవాంగ పెద్దలు మన్నె కనకశేనుడు, పెరిశెట్ల మునస్వామి, మోహన్ రావు, బొప్పన చెంగల్వరాయం, బొప్పెన పురుషోత్తం, సట్టా ఈశ్వరయ్య, ఉమ్మిటి మునస్వామి, నాపవాసు, కాట్న కుమార్, కల్లూరి యుగంధర్, కల్లూరు నారాయణ, యన్నం సురేష్ , భగవాన్, గోదారి వెంకటమోహన్, మన్నె బుశేంద్ర బాబు, పివీ రమేష్, బుర్రా సుందర బాబు, యన్నం మోహన్ రావు, యననం రాజేంద్ర ప్రసాద్, పృధ్వి హేమభూషణం, బీరక రాజేంద్రప్రసాద్, పెరిశెట్ల ఉదయ్ కుమార్, స్రామాట్, సూరాతి నవీన్ కుమార్, కుర్మా రాజబాబు తదితరులు కార్యలెండరు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

వరదయ్యపాలెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



రాష్ట్ర విద్యుత్, అటవి, భూగర్భగనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తిరుపతి ఆఫీస్‌లో శ్రీకాళహస్తి బోర్డు సభ్యులు పెద్దిరెడ్డి మల్లికార్జున రెడ్డి ఆవిష్కరణ చేయించారు. అలాగే వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, ధన్యవాదాలు తెలిపారు.

# 16వ వార్డులో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



పట్టణంలోని 16వ వార్డు ఇమాంవీధిలో రోడ్లు అధ్వాన్నంగా మారాయని, పట్టించుకునే దిక్కులేదని పలువురు కాలనీ వాసులు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జలరిషితారెడ్డిలకు విన్నవించారు. ఆదివారం పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో పర్యటించి కాలనీలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్ళి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వాలు మారినా సదుపాయాలు కరువయ్యాయని వర్షానికి ప్రధాన రోడ్డు బురదమయం కావడంతో ఇబ్బందిగా మారిందని పలువురు తెలిపారు. అధికారులకు, నాయకులకు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కొన్ని చోట్లు డ్రైనేజీ కాలువలు కట్టకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎంతో మహోన్నత ఆశయంతో నిరుపేదలకు టిడ్కో ఇంటి నిర్మాణాలకోసం మున్సిపాలిటీకి నిధులు చెల్లించామని ఇప్పటి వరకు ఇండ్లు పూర్తికాలేదన్నారు. డబుల్ బెడ్‌రూంల నిర్మాణం కోసం రూ.లక్ష చెల్లించిన వారికి కనీసం సమాధానం చెప్పలేని పరిస్థితి అధికార పార్టీ నాయకులు, అధికారులకు లేదా అని ప్రశ్నించారు. అనంతరం చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని రిషితారెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విజయకుమార్‌నాయుడుతో పాటు మాజీ కౌన్సిలర్ బషీర్‌తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముత్యాలమ్మ అమ్మవారి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చిల్లకూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త



మండలంలోని తూర్పు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం ఆలయ చైర్మన్ సిద్దారెడ్డి ఇంద్రసేనారెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 2024 సంబంధించి ముత్యాలమ్మ అమ్మవారి నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రజలకి ఉండాలని అదే విధంగా ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు అయితే భక్తులు అధిక సంఖ్యలో విరాళం ఇస్తూ ఆలయ అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందిస్తున్నారని వారికి కూడా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని వారు తెలిపారు. కమిటీ సభ్యులు దువ్వూరు చంద్రరెడ్డి, దువ్వూరు సాయి కృష్ణారెడ్డి, చేవూరు శ్రీనివాసులు, బాలు బాలాజీ, చిల్లకూరు వెంకటేశ్వరమ్మ, ఎంపిటిసి జానకిరామ్, పూజారి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



చిల్లకూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని బుధనం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై పట్రగుంట గ్రామానికి చెందిన కలివేటి వెంకటేశ్వర్లు (35) అనే వ్యక్తి బుధనం నుండి కడివేడు గ్రామ సమీపంలోకి నడుచుకుంటూ వెళ్లే క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతిచెందాడు. సమాచారం అందుకున్న చిల్లకూరు ఎస్ఐ అంజిరెడ్డి సిబ్బందితో కలిసి పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రాంతీయ తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శివయ్యకు అవుదూడ విరాళం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 31 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున నిర్వహిస్తున్న గోశాలకు భక్తుల నుంచి భూరి విరాళాలు అందుతున్నాయి. ఈ నేపధ్యంలో తమిళనాడుకు చెందిన భక్తులు ఆదివారం అవుదూడతో పాటు సంరక్షణకు నిధులు అందజేసారు. తమిళనాడు లోని తిరువళ్ళూరు జిల్లా మేటపల్లికి చెందిన డి.సుబ్రమణ్యం కుటుంబసభ్యుల తో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. చైర్మెన్‌ను కలసి గోశాలకు ఆవుదూడను అందించుటకు వివరించారు. అయితే గోసంరక్షణకు నిధులు చెల్లించాలన్నారు. దాంతో డిసుబ్రమణ్యం ఆవుదూడతో పాటు రూ.10వేలు సంరక్షణకు చెల్లించారు. వారికి ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు గోశాలకు చెందిన నరసింహులు, చందూశర్మ అంజూరు వెంకటేష్‌బాబు, పిఎం చంద్ర, బాలాగౌడ్‌లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గురుకుల పాఠశాల అటెండర్ మృతి

శ్రీకాళహస్తిరూరల్,డిసెంబర్ 31 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి తిరుపతి మార్గంలోని తొండమాన్‌పురం ఆర్చి వద్ద ఆదివారం సాయంత్రం గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో రేణిగుంట వద్ద ఉన్న గురుకుల పాఠశాలలో అటెండర్‌గా పని చేస్తున్న పురుషోత్తం (45) అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు అందించిన మేరకు ఇలా ఉన్నాయి. సి.పురుషోత్తం గతంలో తెలుగుగంగ కాలనీలోని గురుకుల పాఠశాలలో అటెండర్‌గా పని చేస్తుండే వారు. ప్రస్తుతం రేణిగుంట వద్ద ఉన్న గురుకులంకు బదిలి చేసారు. ఆతను గురువరాజుపల్లి గిరిజన కాలనీలో నివాసముంటున్నారు. ప్రతి రోజూ విధి నిర్వహణకు వెళ్ళి వారు. ఆదివారం శ్రీకాళహస్తికి పని మీద వచ్చి తన మోటార్‌సైకిల్‌పై వెళుతుండగా వెనుక నుంచి ఏదో గుర్తుతెలియని వాహనం ఢీకొనిఉండవచ్చునని భావిస్తున్నారు. వాహనాన్ని వెనుక నుంచి ఢీకొనటంతో ఆతను గ్యాస్‌పైప్‌లపై పడగా తలకు బలమైన గాయమై అక్కడి కక్కడే మృతి చెందినట్లు భావిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఆతనికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నట్లు గుర్తించామన్నారు. వారికి సమాచం అందించినట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి ఏ వాహనం ఢీకొన్నదో పరిశీలిస్తున్నామని వివరించారు.

# శివయ్య సేవలో అనంత కలెక్టర్

శ్రీకాళహస్తి,డిసెంబర్ 31 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి కుటుంబసభ్యులతో పూజలు చేయించుకున్నారు. ఆమెకు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. పూజల అనంతరం దక్షిణామూర్తి ఆలయం వద్ద ఆలయ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలందించగా వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

# వాగవీడులో సిపాయి భరోసా

శ్రీకాళహస్తిరూరల్,డిసెంబర్ 31 ప్రభాతవార్త



నిరుపేదల కుటుంబాల్లో ఏదైనా అవాంతరం చోటు చేసుకుంటే ఆదుకొనుటకు నేనున్నానని రష్ అధినేత, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా వన్నెకుల క్షత్రియులు నివాసముంటున్న గ్రామాల్లో ఆయన సేవలను అందిస్తున్నారు. అ ంతేకాక నిరుపేదలకు ఇబ్బంది అంటే ఆదుకుంటున్నారు. ఈ నేపధ్యంలో మండలంలోని వాగవీడు పంచాయతీలోని యల్లం పల్లి గిరిజన కాలనీలో చెంచుకృష్ణమ్మ మృతి చెందారు. ఆ కుటుంబానికి ఆమె కూలి నాలి చేసి పోషించేది. విషయం తెలుసుకున్న డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం కుమార్తె పల్లాల వనమ్మను పరామర్శించారు. ఆ కుటుంబాన్ని ఆదుకొనుటకు నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ సందర్బంగా 40 రకాల నిత్యావసర సరకులను అందించారు. ఆయనతో పాటు డాక్టర్ బాబు, డాక్టర్ కే. వెంకటాద్రి, డాక్టర్ శ్రీను, పి.వెంకటయ్య, వాసుదేవరెడ్డి, వై.మూర్తి, కే.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టించటం ఒక్క సిఎం కే సాధ్యం

బియ్యపు మధుసూధనరెడ్డి

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్),డిసెంబర్ 31 ప్రభాతవార్త



సంపదను సృష్టించటం ప్రజల ఆర్థిక స్థితి గతులను మెరుగు పరటం ఒక్క యువ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి సాధ్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. ఏర్పేడు పంచాయతీ పరిధిలో రూ.ఒక కోటితో నూతనంగా నిర్మించిన 11 గదులను ఆదివారం శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ప్రారంభించారు. ముఖ్యఅతిధిగా ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఏనాడూ సంపదను సృష్టించలేదన్నారు. ఏర్పేడు సర్పంచ్ నల్లపాళెం శివయ్య తమ పార్టీ సర్పంచ్‌గా ఉన్నారని ఆయన చొరవ తీసుకొని పంచాయతీ ఆదాయాలను పెంచుకొనుటకు సంపదను సృష్టించారన్నారు. ఆయనను అభినందించారు. కొత్తగా నిర్మించిన షాపింగ్ వల్ల ఏటా రూ.30లక్షలు పంచాయతీకి ఆదాయం వస్తుందని శాసనసభ్యుడు వివరించారు. పచ్చమీడియా రాతలను ప్రతిపక్షాల మాటలను జనం నమ్మె పరిస్థితిలో లేదన్నారు. ఎన్నికలొస్తుంటే ప్రతిపక్షాలు కలలు కంటూ తమకే అధికారం అంటూ ప్రజల్ని మాయ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రారంభోత్సవంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డితో పాటు ఎంఎల్‌సి డాక్టర్‌సిపాయి సుబ్రమణ్యం, సర్పంచ్‌శివయ్య, మండల పార్టీ ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్థన్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు కూనాటిరమణయ్యయాదవ్, జమలశ్రీనివాసులు, మేకలత్తూరుచంద్రశేఖర్, బత్తిశెట్టితదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజలు మార్పుకోరుతున్నారు

-రాష్ట్ర కార్యదర్శి దశరధాచారి

శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నియంతృత్వ పాలనలో నరక ప్రాయమైన జీవితాలను అనుభవిస్తున్న పీడిత వర్గాలకు ప్రశాంతమైన స్వేచ్ఛా జీవితాలను అందించడానికి జగన్‌రెడ్డిని మార్చేద్దామని రాష్ట్ర కార్యదర్శి డాక్టర్‌జి.దశరధాచారి పిలుపునిచ్చారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో అయిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పేర్కొన్న పథకాలకు సంబంధించి ప్రజలకు వివరించారు. ఆదివారం 22వ వార్డు పరిధిలోని ఎన్టీఆర్‌నగర్, రిజర్వాయర్‌రోడ్డు, కొండమిట్ట తదితర ప్రాంతాల్లో గల ప్రజలను కలిసినటన్లు తెదేపా సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుబుజ్జి తెలిపారు. జగన్‌రెడ్డి ప్రజావ్యతిరేఖ నియంతృత్వపాలనకు వ్యతిరేకంగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు చేస్తున్న పోరాటాల్లో ముందు వరుసలో నిలబడిన బిసి వర్గాలకు చెందిన నాయకులు మరియు కార్యకర్తలపై వైసిపి ప్రభుత్వం చేస్తున్న దమనకాండకు అంతిమఘడియలు సమీపించాయని సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుబుజ్జి తెలిపారు. కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు, తెదేపా పార్టీ బిసి విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజయాదవ్, బూత్ కన్వీనర్ బాలయ్య, రజక, తెదేపా పార్టీ బిసి విభాగం నాయకులు శివ, రమేష్, సుధాకర్, హరి, శివ, వెంకటేష్, సులేమాన్, రియాజ్ జిలానీ, తెలుగు మహిళలు అనూష, సులోచన, రిజ్వానా, మమత, చెంగమ్మ, గంగమ్మ, లలితమ్మ పాల్గొన్నారు.

# కోడిపందేలు-14మంది అరెస్టు

.తొట్టంబేడు, డిసెంబర్ 31 ప్రభాతవార్త

మండలంలోని కాసరం చెరువులోకోడిపందేలు ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర వెంటనే తమ సిబ్బందితో అక్కడకి చేరుకుని కోడిపందేలు ఆడుతున్న వివిధ ప్రాంతాలకు చెందిన 14మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు నాలుగు కోళ్ళు, రూ.3050నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వీరిని స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేసినట్లు వివరించారు. ఈసందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా కోడిపందాలు ఆడుతునన్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# తిరుపతి డివిజన్

## నూతన సంవత్సరానికి ముస్తాబైన దేవాలయాలు

పుత్తూరురూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణం, మండల పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా ఆలయాలను ముస్తాబు చేశారు. పట్టణంలోని శ్రీ షిరిడీ సాయిబాబా, రైల్వేస్టేషన్ సమీపంలోని నాగాలమ్మ దేవాలయం, శ్రీ తరుణ గణపతి, శ్రీ సెల్వ వినాయకస్వామి, బజారు వీధిలోని వినాయకస్వామి, శ్రీ ద్రౌపదీదేవి సమేతశ్రీ ధర్మరాజు స్వామి దేవాలయం, శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయం, ఓం శక్తి శ్రీ కావమ్మ మారయ్య దేవాలయాలు, అలాగే మండలపరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలు కూడా విద్యుత్‌దీపాలంకరణ మామిడాకు తోరణాలతోసుందరంగా అలంకరించారు. వేకువ జామున 5 గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు.

## అవినీతిరహిత పాలన 'ఆప్'తోనే సాధ్యం

సత్యవేడు, డిశంబరు 31, ప్రభాతవార్త:



ఆమ్ ఆద్మీ పార్టీ ద్వారా మాత్రమే అవినీతి రహిత పాలన సాధ్యపడుతుందని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్ష్యులు వెంకటాచలపతి పేర్కొన్నారు. పార్టీ చేపట్టిన సామాన్యుడి శంఖారావం ప్రజాచైతన్యయాత్రలో భాగంగా ఆదివారం సత్యవేడు, వరదయ్యపాళ్యెం, బిఎన్ కండ్రిగ మండల గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించారు. కరపత్రాలను అందిస్తూ, ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈనేపధ్యంలో బిఎన్ కండ్రిగ మండల కన్వీనర్‌గా తలారివెట్టుకు చెందిన వాటంబేడు బాలరాజును నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడిని శక్తివంతులుగా చేయాలనే ఉన్నత సంకల్పంలోనే తమపార్టీ ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. తాము అధికారంలోకి వస్తే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించగలమన్నారు. ఈకార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్ష్యులు నీరుగట్టు నగేష్, జిల్లాప్రధాన కార్యదర్శి బొప్పనశ్రీనివాస్, సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నందిని, నాయకులు వెంకటేష్, శ్రీనివాసులురెడ్డి, సూర్య తదితరులు పాల్గోన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమవుతున్న ఆలయాలు

నగరి, డిసెంబరు 31 ప్రభాతవార్త:



నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆలయాలు ముస్తాబవుతున్నాయి. స్థానిక కరియమాణిక్య స్వామి ఆలయంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. పుష్పాలంకరణ పనులు ప్రారంభించారు. రాజీవ్‌నగర్ గుట్టపై వెలసిన సాయి దివ్యధామంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కరకంఠేశ్వర స్వామి ఆలయంలోను, బుగ్గ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలోను ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణ పరిధిలోని దుకాణాల వెలుపల నూతన సంవత్సర క్యాలెండర్లు, 2024తో సిద్ధమైన అలంకరణ వస్తువులు దర్శన మిచ్చాయి. మండలంలోని నంబాకం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు స్థానికంగా ఉన్న విద్యార్థులను పాఠశాలకు రప్పించి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రంగులతో, పుష్పాలతో వేసిన ముగ్గు పలువురిని అలరించింది. నూతన సంవత్సరాన్ని వారి వారికి నచ్చిన రీతిలో జనం స్వాగతం పలుకుతున్నారు. దేశమ్మ దేవాలయసమీపం ఉన్న ఒక హోటల్‌లో వంటమాస్టర్‌తనదైనశైలిలో హ్యాపీ న్యూయర్ 2024 అంటూ దోశ వేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నగరి, డిసెంబరు 31 ప్రభాతవార్త:



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరి లయన్స్‌క్లబ్స్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, కేకులు, పండ్లు పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక విశిష్ట విద్యాలయ పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 65 మంది వృద్ధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ దుప్పట్లను అందించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ డైరెక్టర్ ప్రభాకర్‌రాజు మాట్లాడుతూ నూతన సంవత్సరాలన్ని, సామాజిక సేవతో స్వాగతం పలకాలన్న భావనతోనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏ.మోహన్, ఉపాధ్యక్షుడు డా. మంజుల, జయరాంరాజు, ఎంఈవోలు హరిప్రసాద్ వర్మ, జయరామరాజు, లయన్స్‌క్లబ్ సభ్యులు రాజరాజేశ్వరి, మహ్మద్‌షఫీ, శక్తివేల్ తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో ఫాగింగ్

రేణిగుంట, డిసెంబరు 31 ప్రభాతవార్త:

సీజన్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలో భాగంగా దోమల వ్యాప్తి అరికట్టడానికి రేణిగుంట మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగేషం రేణిగుంట వీధుల్లో ఆదివారం సాయంత్రం ఫాగింగ్ చేయించారు. ఈ మధ్య కాలంలో విపరీతమైన మంచు కురుస్తూ చలి తీవ్రగా ఉండడంతో వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా దోమల ప్రబలకుండా యంత్రాలతో పంచాయతీలోని వీధుల్లో సర్పంచ్ పంచాయతీ కార్మికుల ద్వారా ఫాగింగ్ చేయించారు.

## వాకర్స్‌కు సాత్వికాహారం పంపిణీ



శాఖాహారంతో గుండెపదిలం

మాజీ గవర్నర్, వాకర్స్ ఇంటర్నేషనల్ ఆర్కాట్ కృష్ణప్రసాద్

తిరుపతి టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త

తిరుపతి కరకంబాడి రోడ్డు నందలి గల వినాయకసాగర్ నందు వాకర్స్‌కు రాబోయే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 6 గంటలకు తాజాపండ్లు, కూరగాయలతో చేసిన బలమైన సాత్వికాహారాన్ని 500 మందికి ఉచితంగా వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగమాస్టర్ వెంకటేశ్వర్లు, వారి బృందం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో చేసిన తప్పొప్పులను క్షమించమని ఆ కలియుగదైవంను వేడుకొని నూతన సంవత్సరానికి గుండె పదిలంగా ఉండేందుకు దోహదపడే సాత్వికాహారంతో ఆహ్వానం పలుకుతున్న యోగబృందానికి వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరింతగా సేవా కార్యక్రమాలు చేసి అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కార్యవర్గానికి సూచించారు. తరువాత వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దశరథ రెడ్డి యోగమాస్టర్‌కు శాలువాతో సన్మానించారు. అటుపిమ్మట సభ్యులకు సాత్వికాహారాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దశరథ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలాజీ నాయుడు, యోగమాస్టర్ వెంకటేశ్వర్లు, పిఆర్ఓ కుప్పంరాజు, నరసింహయ్య, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

★ I,(OLD NAME) **BASIREDDY RAJESWARI** CHANGE MY NAME IS (NEW NAME) **BASIREDDYGARI RAJESWARI** W/O BASIREDDYGARI MAHENDRA REDDY RESI HNO 1-141A DONNIKOTA Vi NALLAMADA. Md SATYA SAI. DT AP SON PP NO F9562129

★ I, (OLD NAME) **BASIREDDY BALI REDDY** CHANGE MY NAME IS (NEW NAME) **BASIREDDYGARI BALI REDDY** S/O BASIREDDYGARI MAHENDRA REDDY RESI HNO 1-141A DONNIKOTA NALLAMADA. Md SATYA SAI. DT AP OLD PP NO F9562129.

★ I, (OLD NAME) **BASIREDDY MAHENDAR REDDY** CHANGE MY NAME IS (NEW NAME) **BASIREDDYGARI MAHENDRA REDDY** S/O BASIREDDYGARI BALI REDDY RESI HNO 1-141A DONNIKOTA Vi NALLAMADA. Md SATYA SAI. DT AP SON PP NO F9562129

